## ఖమ్మం జిల్లా సీపీఎస్ ఉద్యోగులకు కృతజ్ఞతలు..

## టీజీసీపీఎస్ ఈయూ జిల్లా ఉపాధ్యక్షులు

# కమల్ల రవితేజ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ సహకారంతో తెలంగాణ సీపీఎస్ఎంప్లాయీస్ యూనియన్ (టీజీసీపీఎస్ ఈయూ) రాష్ట్ర కమిటీ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన సీపీఎస్ ఉద్యోగులు ప్రతీ ఒక్కరికీ టీజీసీపీఎస్ఈయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కమల్ల రవితేజ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగులతో ఘనంగా నిర్వహించుకున్న ఈ సభకు టీజీఈజేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి గారు, జేఏసీ కో చైర్మన్ కే. రామకృష్ణ గారు, ఎమ్మెల్సీ కొందండ రాం, మరో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తోపాటు టీజీసీపీఎస్ఈయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్, నాగేవల్లి ఉపేందర్, జిపిఏ రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేంద్రరావు, జేఏసీ నాయకులు రమేశ్ పాక తదితరులు పాల్గొన్న సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు గాను ఖమ్మం జిల్లా పాల్గొన్న వందలాది సీపీఎస్ ఉద్యోగులందరికీ టీజీసీపీఎస్ఈయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కమల్ల రవితేజ కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులంతా ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిగారు, కో చైర్మన్ రామకృష్ణ గారి పిలుపు మేరకు వేలాదిగా తరలివచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లోనూ ఉద్యోగుల హక్కుల కోసం ఇలాగే కలిసి సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

